నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

ఆదివారం 26 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 26, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 12


# ఆ పాలనలో కాళరాత్రులే

- నాటి చీకటి రోజులు మళ్లీ రావద్దు
- కరెంటు లేని ఎవుసం చేయలేం
- రైతులను ఆగంజెయ్యాలని చూస్తున్నరు
- భూములను కాజేయాలని పన్నాగం పన్నుతున్నరు
- 'హస్తం' పార్టీపై రైతులు, ప్రజల మండిపాటు
- బీఆర్ఎస్ పాలనే బాగుందంటూ కితాబు
- కంటికిరెప్పలా కాపాడుకునే కేసీఆర్‌కే మద్దతు అంటూ స్పష్టం

- మధ్య పేజీలో

## కాంగ్రెస్‌ను నమ్మితే నిండా మునుగుడే



- వాళ్ల వారసులు మళ్లీ దండెత్తడానికి వస్తున్నరు..
- మీ ఓటుతో వారిని దరిదాపుల్లోకి కూడా రానివ్వొద్దు..
- ఒకప్పుడు మానుకోట ఎలా ఉండేది.. ఇప్పుడెలా ఉంది..
- ఇక్కడ ఉన్నన్ని రోడ్లు సిద్దిపేటలో కూడా లేవు..
- మూడోసారి శంకర్‌నాయక్‌ను ఆశీర్వదించాలి
- మహబూబాబాద్ రోడ్డు షోలో మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- దారిపొడవునా పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికిన ప్రజలు

8



మానుకోట పట్టణంలో జరిగిన రోడ్ షోకు హాజరైన జనం

# రిస్క్ వద్దు.. కారుకు గుద్దు..

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు ఉండదు..

మానుకోట దమ్ము చూపించాలె

నాడు సమైక్యవాదులను తరిమిన గడ్డ ఇది..

మానుకోట మట్టికి దండం.. ఇక్కడి రాళ్లకు దండం..

'రిస్క్ వద్దు.. కారుకు ఓటు గుద్దు' అంటూ మంత్రి హరీశ్‌రావు పిలుపునివ్వడం ప్రజలను ఆకట్టుకున్నది. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు ఉండదని ఆయన తేల్చిచెప్పారు. మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో కలిసి పట్టణంలో హరీశ్‌రావు శనివారం రోడ్ షో నిర్వహించగా భారీ స్పందన వచ్చింది. అశేషంగా తరలివచ్చిన ప్రజలు దారిపొడవునా వారిపై పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ 'నాడు ఉద్యమ సమయంలో తెలంగాణపై దండెత్తిన సమైక్యవాదులను తరిమికొట్టిన గడ్డ ఇది.. ఇక్కడి మట్టికి దండం.. రాళ్లకు దండం.. మళ్లీ సమైక్యవాదులంతా ఒక్కటై తెలంగాణ మీద దండెత్తడానికి వస్తున్నరు.. మీ ఓటుతో వాళ్లను దరిదాపుల్లోకి రాకుండా తరిమి మానుకోట దమ్మేంటో చూపాలి'అని పిలుపునిచ్చారు. తెలంగాణ రాక ముందు మానుకోట ఎలా ఉండేది?.. ఇప్పుడేలా ఉందో ప్రజలు మనసుపెట్టి ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

*- మహబూబాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ)*



రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్



పాలకుర్తిలో రోడ్‌షోకు తరలివచ్చిన వేలాది మంది ప్రజలు, మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, చిత్రంలో మంత్రి ఎర్రబెల్లి



# పాలకుర్తిలో ఆత్మగౌరవానికి.. నోట్లకట్టలకు మధ్య పోటీ

## 12 సార్లు 'రైతుబంధు' ఇచ్చిన బీఆర్ఎస్ కావాల్నా.. సీఎం కుర్చీకి 12 మంది పోటీపడుతున్న కాంగ్రెస్ కావాల్నా

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లిని గెలిపించండి

రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు పిలుపు

పాలకుర్తిలో వేలాది మంది ప్రజలతో రోడ్‌షో

5